పాలన చేతగాకే కేటీఆర్‌పై కేసులు

కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

- ప్రశ్నించే గొంతుకను అరెస్టు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర
- కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదుపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

మోర్తాడ్/ భీమ్‌గల్/ బాల్కొండ/ముప్కాల్, డిసెంబర్ 20: ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక, వాటిని అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ కేసులు నమోదు చేయించిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, భీమ్‌గల్, బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, రేగుంట దేవేందర్, దొన్కంటి నర్సయ్య, బద్దం ప్రవీణ్‌రెడ్డి, ముస్కు భూమేశ్వర్ రెడ్డి శుక్రవారం వేర్వేరు సమావేశాల్లో విలేకరులతో మాట్లాడారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌తో తెలంగాణ, హైదరాబాద్ ఇమేజ్‌ను కేటీఆర్ పెంచారని, ఇందులో అవినీతి జరిగినట్లు నిరూపితం కాలేదని అయినా కేటీఆర్‌పై కుట్రతో కేసులు పెట్టారని అన్నారు. అక్రమ కేసులు, బెదిరింపులు, అబద్ధపు ప్రచారాలు ఎన్ని చేసినా భయపడేదే లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు.

కమ్మర్‌పల్లి, మోర్తాడ్‌లో నిర్వహించిన సమావేశాల్లో సొసైటీ చైర్మన్ కల్లెం అశోక్, పాపాయిపవన్, బోగ ఆనంద్, రాజేశ్వర్, గందం మహిపాల్, పర్స గంగన్న, రాజిరెడ్డి, మహేశ్, దాసు, మైలారం సుధాకర్, కొత్తపల్లి రఘు, సంత రాజేశ్వర్, బద్దం రాజేశ్వర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గున్నాల బాలభగత్, కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎంఎ.మొయీజ్, మండల యూత్ అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, కౌన్సిలర్లు సతీశ్‌గౌడ్, నర్సయ్య, లింబాద్రి, రాజేశ్వర్, రహమాన్, రాజునాయక్, సంతోష్‌నాయక్ పాల్గొన్నారు.

బాల్కొండలో బీఆర్ఎస్ నాయకులు సాగర్ యాదవ్, శ్రీకాంత్‌చారి, శరత్, శ్రీనివాస్, సాయన్న, షాహీద్, నరేందర్, నాగభూషణం, జువ్వన్న, నారాయణ, పోశెట్టి, ఫయాజ్‌అలీ, ఇఫ్తాకారోద్దీన్, షేక్ ఆరిఫ్, సూర్యప్రకాశ్, రవి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, నాయకులు టి.రాజన్న, నర్సయ్య పాల్గొన్నారు.

ముప్కాల్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఉపాధిహామీ పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సాయాగౌడ్

బాల్కొండ, డిసెంబర్ 20: మండలంలో ఉపాధిహామీ పథకం కింద శ్రీరాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న నర్సరీ ఏర్పాటు, బాల్కొండలో కోళ్ల పెంపకం షెడ్డు, వన్నెల్ గ్రామంలో నర్సరీ పనులను సంబంధిత అధికారులు శుక్రవారం పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని అధికారులకు డీఆర్‌డీవో సాయాగౌడ్ సూచించారు. ఆయన వెంట ఏపీడీ ఓంపాల్ తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్20: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ బాలికల కళాశాలను మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం తనిఖీ చేశారు. కాస్మొటిక్ చార్జీలు పెరిగినందున నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. వంటగది, స్టోరూమ్‌ను పరిశీలించారు.

మొరం టిప్పర్లు, ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోధన్ రూరల్,డిసెంబర్ 20: అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్, టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

మాక్లూర్, డిసెంబర్20: మండలంలోని మాదాపూర్ గ్రామ శివారులో పొలాల నుంచి ఉన్న విద్యుత్ లైన్ కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. మాక్లూర్‌లోని సబ్‌స్టేషన్ నుంచి వస్తున్న విద్యుత్ లైన్ మాదాపూర్ శివారులోని వ్యవసాయ భూముల్లో కిందికి వేలాడుతోంది. పంటలు వేసే సమయంలో, కోతల సమయంలో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు నడిపేవారు భయపడుతున్నారని రైతులు తెలిపారు. పలుమార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లైన్‌ను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

పొలంలో తక్కువ ఎత్తులో ఉన్న వైర్లను చూపుతున్న రైతు

భూసార పరీక్షలు చేయించుకోవాలి

రైతులకు సూచనలిస్తున్న ఏఈవో రేష్మ

బాల్కొండ, డిసెంబర్ 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రయోజనార్థం నిర్వహిస్తున్న భూసార పరీక్ష సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏఈవో రేష్మ తెలిపారు. మండలంలోని నాగపూర్‌లో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలు సేకరించే విధానంపై క్షేత్రస్థాయిలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ తరపున సాయిల్ హెల్త్ మేనేజ్‌మెంట్ పథకంలో భాగంగా మండలంలోని రైతులకు సంబంధించి భూసార పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకుడు బి.మల్లేశ్

శక్కర్‌నగర్, డిసెంబర్ 20: బోధన్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘ నాయకుడు బి.మల్లేశ్ డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి మందిరం కల్యాణ మండపం హాల్‌లో మున్సిల్ కార్మికులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు తీర్మానాలు చేశారు. కనీస వేతనం రూ.26వేలు పెంచాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మున్సిపల్ కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నేడు అలీసాగర్ నీటి విడుదల

నవీపేట,డిసెంబర్ 20: మండలంలోని కోస్లీ గోదావరి ఒడ్డున మొదటి పంప్‌హౌస్ ద్వారా శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అలీసాగర్ నీటిని విడుదల చేస్తారని ప్రాజెక్టు ఏఈ ప్రణయ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరు మండలాల పరిధిలోని 53,793 ఎకరాల్లో వరి సాగు చేసుకునేందుకు లిఫ్టు ద్వారా నీటిని అందించనున్నట్లు ఆయన తెలిపారు.

శాఖాపూర్ లిఫ్టు నీరు..

నవీపేట,డిసెంబర్ 20: మండలంలోని శాఖాపూర్ ఎత్తిపోతల పథకం నుంచి శనివారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నీటిని విడుదల చేస్తారని నాయకుడు మహిపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లిఫ్టు పరిధిలోని రైతులు హాజరు కావాలని కోరారు.

అధ్యాపకుడి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

రెంజల్, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో కెమిస్ట్రీ బోధించేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ, బీఎడ్ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలతో సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవీపేట, డిసెంబర్ 20: మండలంలోని నవీపేట సెక్షన్ పరిధిలోని యంచ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని యంచ, నందిగామ, అల్జాపూర్ గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలో..

ఎడపల్లి, డిసెంబర్ 20: బోధన్ రూరల్, ఎడపల్లి , రెంజల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 2 గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎడపల్లి సబ్ డివిజన్ ఏడీఈ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ రూరల్‌లోని సంఘం గ్రామంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5-30 వరకు, ఊట్‌పల్లి, పెగడపల్లి, గ్రామాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు, ఎడపల్లి మండలంలోని ఏఆర్‌పీ గ్రామంలో మధ్యాహ్నం 2-30 నుంచి సాయంత్రం 4-30 వరకు, రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

23న రైతు నిరసనలు

ఎడపల్లి, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలో ఈనెల 23న రైతు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకుడు గుమ్ముల గంగాధర్ తెలిపారు. జంలం గ్రామంలో శుక్రవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు, వ్యవసాయ కూలీలు నిరసనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కాశం రవి, శ్రీపతి, మల్లేశ్, నాగయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రయోగాలు తయారు చేసిన విద్యార్థులతో హెచ్ఎం కవిత

ఘనంగా గణిత దినోత్సవం

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్20: మండలంలోని కోమన్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవం నిర్వహించినట్లు హెచ్ఎం కవిత తెలిపారు. ఈనెల 22 తేదీన రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. విద్యార్థులు తయారు చేసిన గణిత ప్రయోగాలను ప్రదర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మాక్లూర్, డిసెంబర్20: మాదాపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు బీజేవైఎం నాయకులు రాథోడ్ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గురువులకు పూర్వ విద్యార్థుల సన్మానం

గురువులతో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులు

ధర్పల్లి, డిసెంబర్ 20 : ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను పూర్వవిద్యార్థులు శుక్రవారం సన్మానించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వాల్గోట్‌కు చెందిన శ్రావణ్ (కానిస్టేబుల్), రవి (టీచర్) ఇటీవల ఉద్యోగాలను సాధించారు. కళాశాలలో అధ్యాపకులు లాభిశెట్టి మహేశ్, సురేశ్‌బాబు, మామిడి విఠల్, అర్చనను ఘనంగా సన్మానించారు.

కొనసాగుతున్న ఆలయాల భూముల సర్వే

కొలతలు చేపడుతున్న సర్వేయర్లు

సుభాష్‌నగర్, డిసెంబర్ 20 : జిల్లాకేంద్రంలోని బడారాంమఠం, సారంగపూర్ హనుమాన్ ఆలయాలకు చెందిన వ్యవసాయభూముల హద్దులు నిర్ణయించేందుకు ఉత్తర విభాగం సర్వేయర్ ఎంఏ సయీద్ శుక్రవారం సర్వే చేపట్టారు. జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ రోడ్ బస్సు డిపో వెనక సర్వేనంబర్ 1491లో (4 ఎకరాల 22గుంటలు), 1492లో (ఒక ఎకరం 8 గుంటలు), 1495 (ఒక ఎకరం 25 గుంటలు), 1496లో (ఒక ఎకరం 36 గుంటలు) వ్యవసాయ భూములను ఏడీ ల్యాండ్, సర్వే విభాగం అధికారులతో సర్వే నిర్వహించారు. కొన్ని సర్వే నంబర్లకు హద్దులు సైతం నిర్ణయించారు. సర్వేలో శాఖాధికారులు బి.కమల, మఠం ఫిట్ పర్సన్ వేణు, జూనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ్, సుమన్, ప్రశాంత్‌కుమార్, ఆంజనేయులు, రఘునాథ్, సర్వేయర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Nizamabad Branch -I, Dist. Nizamabad** agreed to accord Loan to **Balapuram Priyanth** S/o. Balapuram Pedda Raghavulu, Aged 32 Yrs, Occ:Business, R/o. H.No.4-35/35/1, Marampalle Village, Nandipet Mandal, Nizamabad Dist. (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Part of Open Plot No.27 and Plot No.28 (Two Plots) lies in Survey Nos. 677/2/ఎ, 677/2/ఎ, and 677/4/ఎ of Nandipet Village Shivar, admeasuring area 120.33 Sq.Yards or 100.60 Sq.Mtrs situated at Nandipet Village, Nandipet Mandal, Nizamabad District, under the jurisdiction of Regn. Sub Dist Armoor and Dist. Regn. Nizamabad. **Bounded as below: North:** 18'-0" wide Road, **South:** Plot No.29, **East:** Neighbour's Land, **West:** Remaining Part of Same Plot No.27

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

ప్రేమ్‌లాల్‌కు అవార్డు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 20 : ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్ గురు బ్రహ్మ రాష్ట్రస్థాయి అవార్డును శుక్రవారం పోస్ట్‌ద్వారా అందుకున్నారు. తాను అందిస్తున్న సేవలకు గాను సెయింట్ మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ వారు అవార్డును అందజేశారు.

యాసంగికి విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్

కంఠేశ్వర్, డిసెంబర్ 20 : యాసంగి సీజన్‌లో విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలని, వివిధ రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీతో త్రైమాసిక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. 2024-25 వానకాలం సీజన్‌కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత యాసంగిలో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా సమీక్షించారు. ఈ ఏడాది వానకాలం సీజన్‌లో రూ.2640 కోట్ల పంట రుణాలు అందించాలని లక్ష్యం ఉండగా.. రూ. 2285.25 కోట్లు పంపిణీ చేసి, 86.56 శాతం లక్ష్యాన్ని సాధించారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఈ ప్రాజెక్టు ద్వారా ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్బీఐ ఎల్‌డీవో పృథ్వీ, డీఆర్డీవో సాయాగౌడ్, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ జిల్లా కమిటీతో సమావేశం

జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి ఆధ్వర్యంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. పోషణ్ అభియాన్ కార్యక్రమాలు సక్రమంగా కొనసాగాలంటే అన్ని శాఖలు సహకరించాలని అన్నారు. అంగన్‌వాడీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ సభ్యులు, సీడీపీవోలు, సూపరింటెండెంట్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

కులపెద్దలపై కలెక్టర్, సీపీకి ఫిర్యాదు

మోస్రా (చందూర్), డిసెంబర్ 20 : తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఓ కుటుంబం కులపెద్దలపై కలెక్టర్, సీపీకి శుక్రవారం ఫిర్యాదు చేసింది. బాధిత పంజాల సుభాష్ గౌడ్ కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. తమ కుటుంబాన్ని తమ కులపెద్దలు బొజ్జ శ్రీనివాస్ గౌడ్, బాగుల నర్సాగౌడ్, బాగుల స్వామి గౌడ్, బాగుల కృష్ణాగౌడ్, శేఖర్ గౌడ్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ కుటుంబంపై కక్ష గట్టి శుక్రవారం మధ్యాహ్నం తమ చాయ్ హోటల్‌కు వచ్చి, కల్లు సీసాల పెట్టెలు పగులగొట్టి, దాడికి పాల్పడడంతో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఇన్‌చార్జి సీపీ సింధూ శర్మకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అటవీ భూమిని కబ్జా చేసిన వారిపై కేసు

వర్ని, డిసెంబర్ 20 : మండలంలోని కూనీపూర్ శివారులో అటవీ భూమిని కబ్జా చేయడంతోపాటు బోరు వేసిన వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు వర్ని అటవీ రేంజ్ అధికారి గంగాధర్ వెల్లడించారు. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఐదు రోజుల క్రితం రాత్రి సమయంలో భూమిని కబ్జా చేయడంతో పాటు బోరు వేశారన్న ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వెళ్లి, విచారణ చేపట్టి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

నియామకపత్రాల అందజేత

ఖలీల్‌వాడి, డిసెంబర్ 20 : జిల్లా వైద్యారోగ్యశాఖలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లోని 13 ఖాళీల భర్తీలో భాగంగా నూతనంగా నియాకమైన అభ్యర్థులకు డీఎంహెచ్‌వో రాజశ్రీ నియామకపత్రాలను శుక్రవారం అంజేశారు. ఎంబీబీఎస్ అర్హత కలిగిన అభ్యర్థులకు పత్రాలను అందజేసిట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవో చందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడ్‌పల్లిలో గోదాం ప్రారంభం

చందూర్, డిసెంబర్ 20 : మండలంలోని మేడ్‌పల్లిలో చందూర్ సొసైటీ పరిధిలోని గోదాంను ఎన్‌డీసీసీబీ మేనేజర్ వసంత, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తారాచంద్, కార్యదర్శి భూమయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే

ధర్పల్లి, డిసెంబర్ 20 : మండలంలోని సీతాయిపేట్, గుడితండాలో తహసీల్దార్ మాలతి, ఎస్‌బీ తండాలో ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హుల ఇండ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు.

రుణమాఫీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

ఖలీల్‌వాడి, డిసెంబర్ 20 : రైతుల రుణమాఫీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఉమ్మడి జిల్లా ఐడీసీఎంఎస్ చైర్మన్ బాదావత్ తారాచంద్‌నాయక్, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐడీసీఎంఎస్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని రుణమాఫీ కానీ రైతుల వివరాలను తెలుసుకునేందుకు పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శులతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పలు సమస్యలను ప్రస్తావించారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

కోటగిరిలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ గంగాధర్

కోటగిరి/ ధర్పల్లి, డిసెంబర్ 20 : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ అన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని మాలివాడ, జరీనాకాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్, నిల్వ ఉన్న సరుకులకు పరిశీలించారు. చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉంచడం, పూలమొక్కలు పెంచడంతో అంగన్‌వాడీ టీచర్ కళావతిని అభినందించారు. ధర్పల్లి మండలంలోని స్వల్పబండ తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో బాలకృష్ణ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని ఆదేశించారు. ఆయన వెంట హెచ్ఎం, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల రక్తదానం

రక్తదానం చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు

కంఠేశ్వర్, డిసెంబర్ 20 : జిల్లాకేంద్రంలోని పవర్‌హౌస్ గోల్డెన్ జూబ్లీ మీటింగ్ హాలులో విద్యుత్ ఉద్యోగులు రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు టీఎస్ ఎన్‌పీడీసీఎల్ జిల్లా ఎస్ఈ రాపల్లి రవీందర్ తెలిపారు. తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా.. 50 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బి.ఆంజనేయులు, డీఈలు జాడే ఉత్తమ్, వెంకటరమణ, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి రవీందర్, జిల్లా డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, పీవో పోశెట్టి, విద్యుత్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

పొతంగల్, డిసెంబర్ 20 : మండలంలోని హంగర్గాఫారంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ జగన్నాథాచారి, సహాయకుడు డాక్టర్ బసవారెడ్డి, పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి మాజిద్ అహ్మద్ హాజరై, పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశుపోషకులకు వివరించారు. పశువులకు సూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. మండల పశువైద్యాధికారి సురేశ్, రుద్రూర్ పశువైద్యాధికారి సంతోష్, వీఎల్‌వో మంజుల, పశు సహాయకులు సుధీర్ గౌడ్, సూపర్‌వైజర్ తిరుపతి, గోపాలమిత్రలు రియాజ్, నాగేశ్, మైత్రి రాజేశ్, గ్రామ పాల కేంద్ర చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు లీగల్ అవగాహన సదస్సు

కోటగిరి, డిసెంబర్ 20 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం 11 గంటలకు లీగల్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఎస్సై సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథులుగా బోధన్ జడ్జిలు, ఏసీపీ రానున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కంఠేశ్వర్, డిసెంబర్ 20 : జిల్లాకేంద్రంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు చంద్రశేఖర్, ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోర్గాం, వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్‌లో నెలవారీ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

కొనసాగుతున్న పీజీ పరీక్షలు

- తనిఖీ చేసిన వీసీ

డిచ్‌పల్లి, డిసెంబర్ 20 : టీయూ పరిధిలో పీజీ 1, 3వ సెమిస్టర్ రెగ్యులర్ (థియరీ, ప్రాక్టికల్), ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సు మొదటి సెమిస్టర్, ఎల్ఎల్‌బీ, ఐఎంబీఏ 7, 9వ సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. టీయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భవనంలో పరీక్షలను టీయూ వీసీ యాదగిరిరావు శుక్రవారం తనిఖీ చేశారు. 151 మంది విద్యార్థులకు 148 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తెలిపార